## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక









ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 58 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 2 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### యుద్ధాల్లో సాంకేతికత

# పెరిగింది



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 :ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం ఆందోళనకరంగా పెరుగుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. డిఫెన్స్ అకౌంట్స్ డిపార్టుమెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ, భారత రక్షణ రంగంలో పరిశోధన,అభివృద్ధినిబలోపేతం చేయడానికి ఒక వినూత్నమైన పర్యావరణ వ్యవస్థను రూపొందిం చనున్నట్లు

2లో

### చొరబాటు దారులతో

# దేశానికి ముప్పు



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను మోదీ గుర్తు చేశారు.

(మిగతా 2వ పేజీలో)

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 1 : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా



ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు

2లో



### జూబ్లీహిల్స్ ఎన్నికపై

# సిఎం రేవంత్ కసరత్తు

- సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 1 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం

2లో

### బిసి హక్కుల కోసం

# బిఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 1 : బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే



సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డు లో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల

2లో

### కెసిఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి

# జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు

### - ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్1 :కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం



తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు

2లో

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

### - ఎక్స్ వేదికగా కెటిఆర్ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 1 :తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి



2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు

2లో

# మాజీమంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

### సంతాపం తెలిపిన కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్1 : బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో



2లో

# సిఎస్‌తో డిజిపి మర్యాదపూర్వక భేటీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 1 : నూతనంగా డిజిపిగా శివ ధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీ.జీ గా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.



# సొంతూళ్లకు బయలుదేరిన నగరప్రజలు

### - ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 1 : దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. ప్రస్తుతం బస్‌స్టాండ్‌లు అన్ని

2లో

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం




11లో

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసిరిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



## మోరీలలో పేరుకుపోయినచెత్తాచెదారం పట్టించుకోని శానిటేషన్ సిబ్బంది

జనగామ టౌన్:సెప్టెంబర్:01(ఆకాంక్ష న్యూస్) : జనగామ పట్టణంలోని రెండవ మూడో వార్డులోని సూర్యాపేట రోడ్డు ఆయుష్మాన్ ప్రీతి కిడ్నీ హాస్పిటల్ బ్యాక్ సైడ్ మోరీలు మొత్తం మట్టి చెత్తాచెదారంతో నిండిపోయి నీరు పైకి వస్తున్నది తీవ్రమైన దుర్గంధం మురుగువాసనతో కంపు కొడుతున్నది దోమలు 24 గంటలు స్వైర విహారం చేస్తున్నాయి కనీసం మోరీలు షాప్ చేసే పరిస్థితి జనగామ పట్టణంలో మున్సిపాలిటీలో లేదు మోరీల పక్కన ఏపుగా గడ్డి పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి అనేకమంది ప్రజలు పరిసరాల అపరిశుభ్రం వల్ల జ్వర పీడితులవుతున్నారు.అలాగే ఇటీవల సూర్యాపేట రోడ్డుకు అనేక ఆసుపత్రులు వెలిశాయి ఈ ఆస్పత్రిలోకి వచ్చే ప్రజలు రోగులు పరిసరాలు అపరిశుభ్రం వల్ల వారి జబ్బులు మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కావున వెంటనే మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ స్పందించి చెత్తాచెదారం పేరుకుపోయినమోరీలను సాఫ్ట్ చేయించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

మొదటిపేజీ తరువాయి

కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం.



## అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్

జనగామ/పాలకుర్తి: అక్టోబర్ 01(ఆకాంక్ష న్యూస్): పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు :

1.తెప్పాలి సైదులు, తండ్రి పేరు బిక్షం, వయస్సు 55, స్వగ్రామం గడ్డి పల్లి, సూర్యాపేట జిల్లా. ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.

2. మనుబోతుల రామకృష్ణ, తండ్రి పేరు సాయిరామ్, వయస్సు 36, నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.

3. పొడిల సురేష్ కుమార్, తండ్రి పేరు వెంకటనర్సయ్య, వయస్సు 35, స్వగ్రామం పెన్ పహాడ్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం, పాలకుర్తి, జనగామ జిల్లా.

4.పొడిల శ్రీధర్, తండ్రి ఆంజనేయులు, వయస్సు 30,

## చొరబాటుదారులతో దేశానికి ముప్పు: ప్రధాని మోదీ..

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.

అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

కరీంనగర్,అక్టోబర్1 : కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 3న అలయ్ బలయ్ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు.

## సొంతూళ్లకు బయలుదేరిన నగరప్రజలు

మొదటిపేజీ తరువాయి

జనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. దసరాకి ప్రత్యేకంగా 7754 బస్సులను ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసింది. జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఆరంఘర్, ఎల్బీ నగర్, ఉప్పల్ వంటి రద్దీ ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టాండ్‌లను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. గతంలో పండగలకు జనాలు ఆర్టీసీ బస్సులలో కిక్కిరిసిన రద్దీతో వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పండగలకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయడంతోప్రయాణికులు ప్రశాంతంగా జర్నీచేస్తున్నారు.బస్సులు చాలా ఉండడం తో చాల మంది ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక 2013 జీవో ప్రకారమే పండగలకు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నామని ఆర్టీసీ అధికారులు చెప్పారు. రిటర్న్ జర్నీ ఖాళీగా రావాల్సి వస్తుండటంతో.. చాలా మినిమం చార్జీలు వసూలు చేస్తున్నామని తెలిపారు. రేపే దసరా కాబట్టి ఇప్పటికే సగానికి పైగా సిటీ ఖాళీ అవ్వగా.. రాత్రికి మొత్తం ఖాళీ అయ్యే అవకాశం ఉంది.

## యుద్ధాల్లో సాంకేతికత పెరిగింది..

మొదటిపేజీ తరువాయి

వినియోగం పెరగడంపై రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికతలు సంవత్సరాల తరబడి పరిశోధన మరియు అభివృద్ధి ఫలితంగా రూపొందించబడినవని ఆయన పేర్కొన్నారు. మనం కూడా ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారుతున్నాయని, దేశ భద్రతా అవసరాలు కూడా పెరుగుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ కారణంగానే రక్షణ బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతోందని ఆయన అన్నారు. బడ్జెట్ పెరుగుతున్నందున, దానిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత కూడా రెట్టింపు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. దేశీయ సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నిధులను పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి

కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

## మాజీమంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

మొదటిపేజీ తరువాయి

లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## కెసిఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి

ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామలమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం,ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నదికేవలం ఓటు బంధం.'అనిఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.



## గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

రామగిరి(ఆకాంక్ష) : గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి పరికిపండ్ల నరహరి అన్నారు. ఈ మేరకు గురువారం బసంత్ నగర్ లో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు ఈనెల 12న నిర్వహించే అవార్డుల కార్యక్రమానికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తే వారు మంచి స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఎందరో జానపద మరియు సినీ గాయకులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చారని స్పష్టం చేశారు. సి నారాయణ రెడ్డి మన ఉమ్మడి జిల్లా చెందిన వారిని పేర్కొన్నారు. ఎందరో కళాకారులు గాయకులు మన ప్రాంతంలో ఉన్నారని వారిని ప్రోత్సహిస్తే వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. కళాకారులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు అందజేయడం శుభపరిణామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిల్లి రాజమౌళి ఐశివ ఆలయ ఫౌండేషన్ శ్యామ్ డిఓపి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జిఎం



రామగిరి,అక్టోబర్01(ఆకాంక్ష) : సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన 1.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.15 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని ప్రకటనలో తెలిపారు. అనంతరం సింగరేణీ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, అక్టోబర్ 01(ఆకాంక్ష) : పెద్దపల్లిహౌజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరిలోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలోహౌహౌ మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకుహౌ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కాంట్రాక్టు కార్మికులు నిరసన



మంథని (ఆకాంక్ష) : మంథని మాత శిశు కేంద్రంలో,ప్రభుత్వ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత ఆరు నెలలుగా జీతాలు రావడం లేదని సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం మంత్రి సహాయకులు చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారు, బతుకమ్మ పండగ పూట మహిళా కార్మికులు పస్తులతో బతుకమ్మలను ఆడుకున్నారని అన్నారు. బతుకమ్మ దసరా పండగలను దృష్టిలో ఉంచుకోనైనా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను పస్తులుంచిన కాంట్రాక్టర్‌పై విరుచుకుపడ్డారు. అదేవిధంగా సబ్ కాంట్రాక్టర్ కార్మికులను బలవంతంగా విధుల నుండి తొలగిస్తున్నారని, వేతనాలు అడిగిన కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ తొలగిస్తున్నారని, కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించకుండా జీతంలో సగం కోత విధిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ఈరోజే వేతనాలు అకౌంట్లో పడాలని లేదంటే ఇక్కడి నుండి వెళ్లేది లేదని అన్నారు. పిఏ మంత్రితో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలియజేయగా మంత్రి వెంటనే స్పందించి పెద్దపల్లి డిసిహెచ్‌తో మాట్లాడి ఈ రోజే కార్మికుల ఎకౌంట్లో వేతనాలు వేయాలని, వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య,కార్మికులు శ్రావణ్, భరత్, చంద్రయ్య, రమ దేవి, పూర్ణిమ,ఓదక్క,తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

- డ్రగ్స్‌కి బానిసైతే భవిష్యత్తు అంధకారం
- పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే జీవితం పాడవుతుంది.
- తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలి
- మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తప్పవు
- ఎస్ఐ దీకొండ రమేష్ పిలుపు




ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ బుధవారం ప్రజలకు సూచనలు చేశారు. దసరా పండుగను కుల,మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమైక్యంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విజయ దశమి సందర్భంగా గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాలని,అందరూ పరస్పర సహకారంతో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ%‌ౌ% చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తు పాడు చేసుకోకూడదని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు.డ్రగ్స్ వినియోగం,విక్రయం, సరఫరా,గంజాయి పండించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్ర నేరాలని, వాటిలో ఇరుక్కుంటే తప్పించుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు.అలాగే రాత్రి వేళల్లో రహదారుల వెంట బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.ఒక్కసారి పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే యువకుల భవిష్యత్తు అంధకారమవుతుందని,ఇలాంటి పరిస్థితులకు దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రమంగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లోని యువజన సంఘాలు పోలీసులకు సహకరించి మత్తు నియంత్రణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని,పండుగ ఆనందాన్ని సమైక్యంగా పంచుకోవాలని ఎస్ఐ దీకొండ రమేష్ ప్రజలను కోరారు.

## స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి వేడుకలు



ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూర్ గేట్ దగ్గర స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించిన రాజమల్లు ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్, సర్పంచ్, ఎంపీపీ, ఎమ్మెల్యేగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సేవలందించి ప్రజల హృదయలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు.బిరుదు రాజమల్లు గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్ జంగం కొమురయ్య , కందుల అశోక్ పటేల్ , కారక మోహన్ రెడ్డి , ఆసరి ఎర్రయ్య , కొలిపాక వెంకటయ్య , కన్నపురం రాజు రెడ్డి , మేరా శంకరయ్య , తుమ్మల అరవిందు , కొలిపాక కనకయ్య , కర్ర శ్రీకాంత్ రెడ్డి , వంగరి విజయ్, వెంకటయ్య , కన్నపురం రాజు రెడ్డి , మేరా శంకరయ్య , తుమ్మల అరవిందు , కొలిపాక కనకయ్య , కర్ర శ్రీకాంత్ రెడ్డి , వంగరి విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన అర్జీ -3 జీఎం




రామగిరి (ఆకాంక్ష) : సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.10 లక్షల టన్నులు అనగా 70 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 14.06 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 148 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ సెప్టెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.20 లక్షల టన్నులు అనగా 50 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.90 లక్షల టన్నులు అనగా 95 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షకాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. సింగరేణియులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## హత్యాయత్నం కేసులో నలుగురు నిందితుల అరెస్టు



గోదావరిఖని, అక్టోబర్ 1(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని రాంనగర్‌లో ఈ ఏడాది జనవరి 7న చోటుచేసుకున్న హత్యాయత్నం కేసును వన్‌టౌన్ పోలీసులు ఛేదించారు. కోదండరామాలయ సమీపంలోని సింగరేణి క్వార్టర్‌లో ఆర్ఎఫ్సీఎల్ అవుట్‌సోర్సింగ్ ఫిజీషియన్ అసిస్టెంట్ యశ్వంత్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. యశ్వంత్ భార్య ప్రతిమ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఏసీపీ రమేష్ పర్యవేక్షణలో విచారణ చేపట్టారు. ఇంటి వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ప్రధాన నిందితుడు కన్నం ఛత్రపతిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. దర్యాప్తులో అతను నేరాన్ని ఒప్పుకోవడంతో పాటు మిగతా నిందితుల వివరాలు బయటపడ్డాయి. నిందితులు కన్నం ఛత్రపతి, నల్లగుల ప్రసాద్ అలియాస్ సన్నీ, అనవేని సాయి తేజ అలియాస్ బచ్చలి చింటూ, కన్నం సంధ్యలుగా పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుండి కత్తి, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, నిందితుడు ఛత్రపతి తల్లి సంధ్య సింగరేణి హాస్పిటల్‌లో కాంట్రాక్టు నర్స్‌గా పనిచేస్తోంది. హాస్పిటల్‌లో ఉన్న కొందరు సహోద్యోగులతో జరిగిన విభేదాల కారణంగా యశ్వంత్ ఆమెపై అసభ్య పదజాలం ఉపయోగించాడని, అక్రమ సంబంధాల ఆరోపణలు చేశాడని తెలుస్తోంది. తల్లి గౌరవం దెబ్బతిన్నదని భావించిన ఛత్రపతి కోపంతో తన స్నేహితులను తోడుగా చేసుకొని హత్యాయత్నానికి పాల్పడ్డాడు. జనవరి 7న ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల మధ్య నిందితులు యశ్వంత్ ఇంటి వెనుక గోడ దూకి లోనికి ప్రవేశించి అతనిపై దాడి చేశారు. అనంతరం నిందితులు అక్కడి నుండి పారిపోయారు.పోలీసులు చాక చక్యంగా నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న సంధ్యను అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలే

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



రామగిరి (ఆకాంక్ష) : సకల విజయాలను అందించే విజయ దశమి మంథని నియోజకవర్గ ప్రజలకు విజయాలను చేకూర్చాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఏటా ఇలాంటి విజయదశమి వేడుకలను మంథని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీశ్రేణులు, అభిమానులకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



## దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్(ఆకాంక్ష) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం యాదగిరిపల్లి గ్రామంలో దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. మహిళలు ఈటలకు సాదర స్వాగతం పలికారు.అందరికీ ఈటల రాజేందర్ దసరా శుభాకాంక్షలు తెలిపాఎరు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ పెట్టుబడి అంతా మోసం ప్రకటనలు నమ్మి మోసపోవద్దు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి.(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 1: మండలం లోని వేములపల్లి గ్రామం లో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి మండల రైతులకు మొగుళ్ళపల్లి ఎస్ఐ .బి అశోక్ ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ గురించి మరియు ఏ విధంగా సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ ఆఫీసర్ అని చెప్పుకొని అమాయకులకు ఫోన్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు. ఎవరికైనా ఇలా సైబర్ నేరస్తులు ఫోన్ చేస్తే నమ్మకండని వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయండి మరియు పరిచయం లేని వ్యక్తులు ఫోన్ చేసి ఆన్లైన్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయి అనే మోసపూరిత ప్రకటనలు నమ్మి మోసపోవద్దని ముఖ్యంగా మీ యొక్క బ్యాంకు డెబిట్ కార్డు క్రెడిట్ కార్డు వివరాలు మరియు బ్యాంకు సంబంధించిన ఓటీపీలు చెప్పవద్దని రైతుబంధు రైతు బీమా రైతు భరోసా వంటి పథకాలకు సంబంధించిన సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే యాప్స్ ఇన్స్టాల్ చేసుకో వద్దని. ఇందిరమ్మ ఇల్లు వచ్చిందంటూ వచ్చే అపరిచిత ఫోన్లను నమ్మి మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులు అదుపులోకి





వరంగల్ జిల్లా: రాయపర్తి మండలం: అక్టోబర్ 01(ఆకాంక్ష న్యూస్): రాయపర్తి మండల బస్టాండ్ ఆవరణలో బైక్ పై గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు..185 గ్రాముల గంజాయి స్వాధీనం బైక్ తోపాటు ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.రాయపర్తి మండలం కేశపురం గ్రామానికి చెందిన ఇద్దరు, రామవరం గ్రామానికి మరో యువకుడు గా గుర్తింపు... ఈ కార్యక్రమంలో సిఐ కె శ్రీనివాసరావు ఎస్సై రాజేందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ ముందస్తు ఎలక్షన్ కోసం మీడియా ప్రతినిధులతో సమావేశం






ములుగు జిల్లా,సెప్టెంబర్ 01(ఆకాంక్ష న్యూస్): ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రింట్ మీడియా ప్రతినిధులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం. ములుగు జిల్లా జడ్పిటిసి ఎంపిటిసి గ్రామపంచాయతీల ఎన్నికలను ప్రకత్బందిగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ విషయం గురించి మీడియా సమావేశం నిర్వహించారు రాష్ట్రంలో జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడో విడుదల లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు జిల్లాలో ఎన్నికల ప్రకారం ప్రారంభమైనందుకు గ్రామీణ ప్రాంతంలో ఎం సి సి కోడ్ అమలు కావటం జరుగుతుందని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదు చేయనున్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు18004257109 ఫోన్ చేయాలని సూచించారు ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ఆర్డిఓ వెంకటేష్ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ పాల్గొన్నారుఎండి రఫీక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక పెట్టుబడి లాభం చూపి మోసం చేస్తున్న ముఠా అరెస్టు

**- పెట్టిన పెట్టుబడికి అధిక లాభం ఆశ చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ముఠా**

**- కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు ముఠా సభ్యులు**



జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 1 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండలంలో కేంద్రంగా చేసుకొని మధ్య తరగతి ప్రజలలే లక్ష్యంగా పెట్టుబడి కంటే ఎక్కువ లాభాలను చూపిస్తామని ఒక ముఠా ఒక ప్రజలను మోసం చేసింది. వారి వద్ద నుండి టాస్కోర్స్ సిబ్బంది 5,92,000 నగదు, 684.5 గ్రాముల బంగారం నాణాలు, 150 గ్రాముల బంగారు ఆభరణాలు, కారు, మొబైల్స్, లాప్ ట్యాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్, స్టాంప్స్, ఇంటి %a% పొలాల స్థలాల పేపర్స్ స్వాధీనం చేసుకున్నారు.నిందితులు తేప్పలి సైదులు, మనబోతుల రామకృష్ణ, సురేష్ కుమార్, శ్రీధర్ గా గుర్తించారు. ప్రధాన నిందితుడు సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా అనే సంస్థతో పేరుతో దందా నిర్వహించి ప్రజలను మోసం చేశాడు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చిటి వ్యాపారంతో గతంలో కూడా మోసం చేసిన పరిణామాలు ఉన్నాయి.ప్రధాన నిందితుడు సైదులు పై మెదక్, సూర్యాపేట, ఇల్లందు, ఎల్బీనగర్, పాలకుర్తి పిఎస్ లలో 10 కేసులు ఉన్నాయి. ఏజెంట్లతో 28,493 సభ్యత్వాలు చేపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇటువంటి మోసాల బారిన పడకూడదని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## శ్రీ రాజ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న అన్నప్రసాద వితరణ దాత తెలంగాణ రాష్ట్ర శివశక్తి జోగిని అసోసియేషన్ అధ్యక్షురాలు లైలా**



జనగాం జిల్లా / పాలకుర్తి అక్టోబర్,1 (ఆకాంక్ష న్యూన్) : పాలకుర్తి మండల కేంద్రంలోని పోచమ్మ కాలనీ వద్ద శ్రీ రాజ దుర్గ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో భవాని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీ భవాని మాత చౌదరి నేతృత్వంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం అన్నదాత అయినటువంటి తెలంగాణ శివశక్తి జోగిని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు లైలా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి దర్శనం భాగ్యం చేసుకున్నారు.



## స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ విజయభేరి మోగించాలి

**–మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు**

జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్, 1 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండలం విసునూరు గ్రామ ఎంపిటిసి పరిధిలో గల విష్ణుపురి కాలని, చీమలభాయీ తండాలలో మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో ఎంపీటీసీలు, జడ్పిటిసిల స్థానాలను గెలిపించుకోవాలని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తల ఐక్యత వల్లే పార్టీ ముందుకు సాగుతుందని, దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కాంగ్రెస్ కు రాబోవు ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విసునూరు గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## కిక్కు కోసం తప్పని తిప్పలు... అయినా సరే తగ్గేదేలే...





జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్, 1(ఆకాంక్ష న్యూస్) : ఈ సంవత్సరం దసరా పండుగ రోజునే గాంధీ జయంతి కావడం వలన వైన్ షాపులు మూసి వేయబడునున్నాయి. దీనితో మద్యం ప్రియులు ముందుగానే మేల్కొని పండగ రోజు కు కావాల్సిన మధ్యాన్ని ముందుగానే కొనుక్కుని వెళ్తున్నారు. మద్యం షాపుల వద్ద ఇసుక వేస్తే రాలనంత జనం మద్యం కోసం నిలబడుతున్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి నాలుగు వైన్ షాప్ ల వద్ద జనం మద్యం కోసం బారులుగా లైన్ కట్టారు. పండుగ పూట కిక్కు లేకుంటే ఆనందం ఉండదని తిప్పలు పడైనా సరే తగ్గేదే లే అంటూ మద్యం కోసం నిలబడుతున్నారు.

## డా. కల్యాణి మిస్సింగ్

వరంగల్,సెప్టెంబర్ 01(ఆకాంక్ష న్యూస్): వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ ఎంజిఎం హాస్పిటల్, జనరల్ మెడిసిన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డా.తంగెళ్ళ కల్యాణి (43) బుధవారం నుంచి కనిపించడం లేదని ఆమె భర్త డా. బండమీది విజయ్కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# 2025-26లో రాబోయే ఆరు నెలల్లో బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి
- మొదటి ఆరు నెలల్లో 91 శాతం బొగ్గు ఉత్పత్తి, 93 శాతం బొగ్గు రవాణా
- ఏరియా జిఎంలతో సమీక్షా సమావేశంలో సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్





(ఆకాంక్ష న్యూస్)

కొత్తగూడెం, అక్టోబర్ 1 : సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఏరియా జనరల్ మేనేజర్లను ఆదేశించారు. ఇప్పటినుంది ప్రతీ రోజు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, అలాగే రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (ఓబి) ను తొలగించాలని ఆయన చెప్పారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎండి అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు తదితర సమస్యలపై ఆయన సమీక్షా చేసి తగిన, సూచనలు చేశారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని గుర్తుచేశారు. బొగ్గు బ్లాక్లు, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. అదే సమయంలో సింగరేణి అంతర్జాతీయ కార్యాలయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పనిచేయాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్ధ వినియోగం అత్యవసరం అన్నారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో మన మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగానూ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొనగా.. అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు హాజరయ్యారు.

# ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

## భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

(ఆకాంక్ష న్యూస్)




భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబరు 1 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్స వాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం, సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

# జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు

## -భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

(ఆకాంక్ష న్యూస్)




భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబరు 1 : విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధిస్తూ మందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.

# అపోహలు వీడండి రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతలు అవ్వండి: కోనేరు పూర్ణ చంద్రరావు

- జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్త దాతలకు సన్మానం
- ఇంటికో రక్తదాతను తయారు చేయడం యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ లక్ష్యం

(ఆకాంక్ష న్యూస్)


భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబర్ 1 : స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం రక్తదాతలను ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు లగడపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన శ్రీ నగర్ కాలనీలో జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సభ్యులు లయన్ పూర్ణ చంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్త దాతల స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలుస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు రక్తదానంపై చైతన్యం అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అపోహలు, వివిధ కారణాల వల్ల ఒకప్పుడు శిబిరాలు ఏర్పాటు చేసి బతిమాలితే గాని రక్తదానానికి ఎవరూ వచ్చేవారు కాదని,, ఇప్పుడు పరిస్థితి మారిందని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని మానవత్వం చాటుతున్నారని ఆయన చెప్పారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ..రక్త దానం చేసేవారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోందని, ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతోమందికి పునర్జన్మ లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా రక్త దాతలను



ప్రోత్సహించడం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్,సీ నియర్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జెబి బాలు, మొరిశెట్టి మోహన్ రావు, మైనేని మోహన్ రావు, కూర శ్రీధర్, ఎంవీ చౌదరి, కోనేరు నాగేశ్వరరావు, జయ కుమార్, నరసింహా రావు, ప్రకృతి ప్రేమికుడు ఇంగ్లీష్ బాలు, కమలాకర్, రాజేష్, జుబ్బు, జావిద్ , మోమిద్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

(ఆకాంక్ష న్యూస్)



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 01 : జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయ దశమి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఆరోగ్యం నింపాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# తెలంగాణకు నాలుగు విద్యాలయాలు

## - కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్టు) ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా-నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో... నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని కిషన్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు చెప్పారు. గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు రూ.400 కోట్లతో 832 పీఎం శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎం శ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషమన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.2వేల కోట్లు కేటాయించిందని వివరించారు. దాదాపు రూ.వెయ్యి కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

# కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

- 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
- ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 : ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.



# మహిషాసుర మర్ధిని అలంకరణలో ఏడుపాయల వనదుర్గామాత

(ఆకాంక్ష న్యూస్)

మెదక్, అక్టోబర్ 01 : తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా పదవ రోజైన బుదవారం నవమిని పురస్కరించుకొని అమ్మవారిని ఎరుపు రంగు వస్త్రాలతో మహిషాసుర మర్ధిని దేవిగా అలంకరించారు.ఆలయ అర్చకులు రాజేష్ శర్మ ,శంకర్ శర్మ,పార్థివశర్మతో పాటు ఇతర బ్రాహ్మణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజగోపురం తో పాటు గోకుల్ షెడ్ లోని అమ్మవారిని సైతం మహిషా సురమర్ధిని రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు మహిషాసుర మర్ధిని రూపంలో దర్శమిచ్చిన వన దుర్గామాత అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు దర్శించుకొని కుంకుమార్చనలో పాల్గొన్నారు.

**ఏడుపాయల్లో చండీ హెూమం**

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోకుల్ షెడ్ లో భక్తులు చండీ హెూమం నిర్వహించారు.ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన వనదుర్గా దేవి ని దర్శించుకొని చండీ హెూమం లో పాల్గొని తరించి పోయారు.

**నేడు రాజరాజేశ్వరి దేవిగా వన దుర్గామాత దర్శనం**

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పదకొండవ రోజైన గురువారం దశమిని పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా వనదుర్గా మాత (పసుపు రంగు పట్టు వస్త్రాలతో) దర్శనమివ్వనున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇన్సెంటివ్ చెల్లించాలి

## - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

(ఆకాంక్ష న్యూస్)

కొత్తగూడెం, అక్టోబరు 1 : సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించిన రూ.5500 దసరా ఇన్సెంటివ్ ను చెల్లించాలని, ఇన్సెంటివ్ చెల్లింపులో ఏర్పడిన సమస్యను యాజమాన్యం పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ లో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే.డబ్ల్యూ.కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో పర్మనెంట్ కార్మికులకు లాభాల వాటా సోమవారం యాజమాన్యం చెల్లించి, అదే రోజు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా చెల్లించాల్సి ఉన్నదని, కానీ నేటి వరకు కాంట్రాక్టర్ల ఖాతాలలో దసరా ఇన్సెంటివ్ జమ కాలేదన్నారు. సింగరేణి కాంట్రాక్టర్లు ఇన్సెంటివ్ చెల్లింపులో ఏర్పడిన, లేవనెత్తిన సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని,తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు దసరా ఇన్సెంటివ్ చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే నరసింహ,వినోద, అనసూర్య,శాంత,లక్ష్మి, వాసవి,శ్రీను,కిరణ్,గణేష్, విక్రమ్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ వ్యవహారం

## మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 1 : తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు. పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవోద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.




# సింగరేణి ఆధ్వర్యంలో ఆయుధ పూజ

(ఆకాంక్ష న్యూస్)

మందమర్రి, అక్టోబర్ 01 : దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని దసరా పండుగ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్ లో బుధవారం వర్క్ షాప్ లోని వాహనాలకు, పనిముట్లకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరై, ముందుగా వర్క్ షాప్ లోని మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వర్క్ షాప్ లోని వాహనాలకు, పనిముట్లకు ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, వర్క్ షాప్ లోని అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు, ఎలక్ట్రిషన్లు, ఫిట్టర్లు, వివిధ సెక్షన్ సంబంధించినటువంటి కార్మికులు రక్షణతో కూడిన పనిని చేయాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తికి అనుసంధానంగా పనిచేస్తూ, అన్ని విభాగాల కార్మికులు సరైన సమయానికి అన్ని ఎరక్షన్స్ చేసి. ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డివైజిఎం ధూప్ సింగ్, ఏఐటియుసి నాయకులు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ అధికారులు, ఇంజనీర్లు సదానందం, నరేష్, శ్రీనివాస్, సత్య గౌడ్, ఏఐటియుసి నాయకులు పెద్దపల్లి బానయ్య, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్పి శర్మ, పారిపల్లి రాజేశం, కొండ్రు వెంకటేశం, వర్క్ షాప్ కార్యాలయ విభాగం సిబ్బంది జాడి సంతోష్, రాజకుమార్, అన్ని సెక్షన్ల సూపర్వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులముల జిల్లా అధికారిగా సత్యజిత్ మండల్

(ఆకాంక్ష న్యూస్)



ఆసిఫాబాద్, అక్టోబర్ 1 : కొమురం భీం ఆసిఫాబాద్ షెడ్యూల్ కులముల జిల్లా అధికారిగా సత్యజిత్ మండల్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సజీవన్ ఇటీవలే పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించారు.

# సీనియర్ పాత్రికేయులు సురేంద్ర పాల్ ఇకలేరు

(ఆకాంక్ష న్యూస్)



కోల్ సిటి (గోదావరిఖని), అక్టోబర్ 1 : రామగుండం పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖని పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు, సింగరేణి ఉద్యోగి సురేంద్ర పాల్ బుధవారం గుండెపోటుతో మరణించారు. ఓసిపి త్రీలో డంపర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర పాల్ వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారు. 8వ కాలనీలో అతడు నివాసం ఉంటున్నాడు. గత కొద్ది కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి అతడి పార్థివ దేహాన్ని 8వ కాలనీలోని అతడి నివాసానికి తరలించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

# మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళిదేవి అమ్మవారు





వరంగల్ భద్రకాళి ఆలయం/సెప్టెంబర్ 01(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. పదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గక్రమంలో భోధయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోను అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం అమ్మవారికి వసంతోత్సవం, సాయంకాలం పుష్పరత సేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రోజు మధ్యాహ్నం గంటలు 12-00లకు నవరాత్ర మహోత్సవాల పూర్ణాహుతి జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగరావు కుటుంబ సమేతంగా మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా మరియు వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే శ్రీ నన్నపునేని నరేందర్, హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, దేవాలయ చైర్మన్ శ్రీ డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు మరియు అనేకమంధి భక్తులు పాల్గొన్నారు. రేపు అమ్మవారికి ఉదయం సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ద్వజారోహణం నిర్వహించబడతాయి. ఈ రోజు కార్యక్రమాలకు గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ విశ్వజిత్ రాణే మరియు శ్రీమతి దేవ్యా రాణే, ఎమ్మెల్యే గోవా, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణే తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. రామల సునీత, కార్యనిర్వాహణాధికారి %డ% సహాయ కమిషనర్, శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్.



తెలంగాణ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బి.శివధర్ రెడ్డి

# ట్రాఫిక్ అడ్వైజరీ మెమో



వరంగల్,సెప్టెంబర్ 01(ఆకాంక్ష న్యూస్): ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా తేదిబీ 02-10-2025 మధ్యాహ్నం 03:00 గంటల నుండి తేదిబీ 03-10-2025 ఉదయం 05:00 గంటల వరకు ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్.,ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్ నుండి ఐనవోలు ఆర్చ్,వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లవలెను,కరీంనగర్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు,కొత్తపేట, ఎనుమాముల, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను,హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ నుండి వెళ్లవలెను. ఉర్సు గుట్టకు వచ్చే వాహనాల కోసం క్రింది ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడము జరిగినదిహన్మకొండ హంటర్ రోడ్ నుండి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర, ఆకుతోట ఫంక్షన్ హాల్,నాని గార్డెన్ మరియు స్కూల్ నందు మీ యొక్క వాహనాలను పార్కింగ్ చేయగలరు. కడిపికొండ నుండి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్ చేయగలరు, జంక్షన్ నుండి వచ్చే వాహనాలు, లక్ష్మీ ఫంక్షన్ హాల్ ఓపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర పార్కింగ్ చేయగలరు. కరీమాబాద్ నుండి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర పార్కింగ్ చేయగలరు.

**సన్ ప్రీత్ సింగ్, కమీషనర్ ఆఫ్ పోలీస్,వరంగల్**

# రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం బాగుంటాయి







తాడేపల్లిగూడెం,(ఆకాంక్ష న్యూస్)అక్టోబర్ 1: రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం బాగుంటాయని, రైతుకు బాసటగా నిలిచేందుకు జీఎస్టీ స్లాబులను మదింపు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ సర్కిల్ నందు సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వాణిజ్య పన్నులు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించి, తిలకించారు. జీఎస్టి తగ్గింపుకు ముందు తర్వాత రైతులకు కలిగిన ఆర్థిక ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జీఎస్టి సవరించిన రేట్లు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చాయని, పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు, రైతుల సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. జీఎస్టీ స్లాబులు తగ్గింపుతో వివిధ వస్తువులు, సేవల తగ్గడం వలన కలిగే ప్రయోజనాల గురించి లబ్ధిదారుల్లో అవగాహన పెంచడానికి ఒక నెల రోజులు పాటు ప్రచారాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌లో భాగంగా, వ్యవసాయ రంగం, వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రయోజనాలను వివరిస్తూ.. ట్రాక్టర్లకు %+ూ% 12% నుంచి 5%కు తగ్గినది మరియు ట్రాక్టర్ విడిభాగాలు, టైర్లు, హైడ్రాలిక్ పంపుల పన్ను 18% నుంచి 5% కు తగ్గిందన్నారు. ఎరువుల ముడి పదార్థాలపై 18% నుంచి 5 % వరకు, బయో - పురుగు మందులు మరియు సూక్ష్మ పోషకాలపై 12 % నుంచి 5% వరకు తగ్గాయన్నారు. సౌర శక్తితో నడిచే పరికరాల మీద కూడా 12 % నుంచి 5% నికి తగ్గించడం జరిగిందని, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం ఫ్రెషర్లు, కంపోస్ట్ యంత్రాలపై జీఎస్టి 5 % కి తగ్గించిందన్నారు. క్షీర పరిశ్రమలో పాలు మరియు చీజ్ పై జీఎస్టీ లేదని, వెన్న మరియు నెయ్యి మీద 12 % నుంచి 5 % వరకు జీఎస్టీ ని తగ్గించడం జరిగిందన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలో తయారుచేసిన, నిలువ చేసిన కూరగాయలు, పండ్లు, గింజలపై 12 శాతం నుంచి 5% వరకు తగ్గిందని, ఆక్వాకల్చర్ మరియు తేనెటీగల పెంపకం, చేపల ఉత్పత్తులపై 12 % నుంచి 5 % శాతంకి జీఎస్టి తగ్గించబడినదని తెలిపారు. సహజ సిద్ధమైన తేనెపై జీఎస్టీ తగ్గించడం వల్ల తేనెటీగల పెంపకం చేసే వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గించడం కారణంగా రైతులు వ్యవసాయ పనిముట్లు మరియు వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకే పొందగలుగుతారన్నారు. దీని ఫలితంగా వ్యవసాయ ఖర్చులు తగ్గి, అధిక దిగుబడిని సాధించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత, గ్రామీణ ఆదాయం, ఆహార భద్రత మెరుగుపడతాయని తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టి స్లాబులు తగ్గింపు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోయినప్పటికీ రైతులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందనే ధ్యేయంతో మన ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, రైతులు జీఎస్టీ ఆర్థిక ఫలాలను పొంది, ఆర్థికంగా లాభపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ మోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏలూరు డివిజన్ వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ శ్రీ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖ భీమవరం, తణుకు సర్కిల్స్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు వి.కేదారేశ్వర రావు, కె.వి.శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ఇన్చార్జి తహసీల్దార్ ఎ.కాశీ కృష్ణ, భవన నిర్మాణ శాఖ చైర్మన్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, ముత్యాల ఆంజనేయులు, ఆకాశపు స్వామి, అధికారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ వరంగల్



వరంగల్ , సెప్టెంబర్ 01 (ఆకాంక్ష న్యూస్):సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించ దానికి సహకరించిన గౌడ కుల పెద్దలకు, గౌడ సంఘాల అధ్యక్షులకు, బీసీ నాయకులకు, గౌడ బంధువులందరికీ కమిటీ పక్షాన పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు.హన్మకొండ హంటర్ రోడ్డు లోని గౌడ హాస్టల్ భవనంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్ఠాపన కోసం వచ్చిన గౌడ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపేందుకు సమావేశం బుధవారం కమిటీ సమావేశం జరిగింది.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చరిత్ర బావి తరాలకు తెలియ చేసేందుకు గౌడ హాస్టల్ వద్ద విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.విగ్రహం ఏర్పాటు కోసం చేసిన భూమి పూజ కు వచ్చిన గౌడ బాంధవుల స్ఫూర్తి, అదే విదంగా సహాయ, సహకారాలు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పూర్తయ్యే వరకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# తెలంగాణకు 4 కేంద్రీయ విద్యాలయాలు కేటాయింపు




హైదరాబాద్,సెప్టెంబర్ 01(ఆకాంక్ష న్యూస్) : ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం. దేశ వ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం.వీటి నిర్మాణం కోసం రూ.5,863 కోట్లు కేటాయింపు. తెలంగాణకు 4, ఏపీకి 4 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు. తెలంగాణలో.. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, వనపర్తి ఏపీలో.. మంగసముద్రం(చిత్తూరు), బైరుగానిపల్లె (కుప్పం), పలాస (శ్రీకాకుళం), శాఖమూరు (అమరావతి)

# అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే

కరీంనగర్,చొప్పదండి,సెప్టెంబర్ 01(ఆకాంక్ష న్యూస్): చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా పదవరోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అమ్మవారి ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం గారు మరియు భక్తులెల్లరు పాల్గొని అమ్మవారి కీర్తనలతో ఘనంగా నిర్వహించుకున్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించి మాట నిలబెట్టుకున్న ముఖ్య మంత్రి చంద్రబాబు - ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ,: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతి పెన్షన్ దారుడు కృతజ్ఞతలు తెలపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం పట్టణంలో పలు వార్డులు నియోజవర్గం లోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ నగదు అందుకునేటప్పుడు లబ్ధిదారులు మోములో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు, నాయకులు పంద్రాజు సాంబశివరావు, పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## తాటికల్లుతో వచ్చే లాభాలు తెలిస్తే తాగకుండా ఉండలేరు..

# కల్లు-నీరా మధ్య తేడా ఇదే

**మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు గురించి తెలియని వారుండరు. తాటికల్లుని దివ్య ఔషధంగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో దావత్ లలో ఖచ్చితంగా కల్లు ఉంటది. కోటీశ్వరుల ఇంట్లో ఫంక్షన్ అయినా కల్లు ఖచ్చితంగా ఉండితీరాల్సిందే. పిల్లలు, పెద్దలు, మహిళలు అన్ని వయస్సుల వారు కల్లుని తాగుతారు. ఇది తెలంగాణ కల్చర్ అని వాళ్లు చెబుతుంటారు. హైదరాబాద్ లో కూడా కల్లు అమ్మే దుకాణాల ఏర్పాటుకి కూడా ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే.**

**తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి గీతకార్మికులు కల్లు తీస్తారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి అసలు తాటి కల్లు తాగితే ఏం ప్రయోజనం ఉంటుందో ఇక్కడ చూడండి.**

తాటికల్లుతో ఈ ప్రయోజనాలు తాటికల్లులో విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే పూర్వీకులు తాటిచెట్టుని కల్పవృక్షంగా చెప్పేవారు. ప్రతి ఆరోగ్య సమస్యకి కల్లు ద్వారానే పరిష్కారం వెతుక్కునేవారు. తాటికల్లులో విటమిన్ B,విటమిన్ C,ఐరన్,ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తాటికల్లు శరీర వేడిని కూడా తగ్గించే గుణాన్ని కలిగి ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తూ దాహం తీర్చడంలో తాటికల్లు సహాయపడుతుంది. తాటికల్లుని కొంతమంది హెల్త్ టానిక్ లా వాడతారు..ఎందుకంటే ఇది శరీరానికి తేలికపాటి ఎనర్జీని ఇస్తుంది. కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అప్పుడే చెట్టు నుంచి తీసిన తాటికల్లు తాగితే అందులో ఉండే ఓ సూక్ష్మజీవి కడుపులో ఉన్న క్యాన్సర్ కారకాన్ని నాశనం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. చెట్టు నుంచి తీయగానే తాగితే ఈ ఫలితాలు అందుతాయి. డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణం అయ్యే వైరస్ కు తాటికల్లు యాంటిబయాటిక్‌గా పనిచేస్తుంది. ముఖ్యంగా నగరాలు, పట్టణాలలో నివసించేవాళ్లు ప్రతిరోజు మసాల ఆహారాలు, జంక్ ఫుడ్స్ వంటివి తీసుకుంటారు. దీంతో ఉదర సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి కల్లు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. కల్లులో ఉండే గుణాలు కడుపుని క్లీన్ చేస్తాయి. కల్లు,నీరా మధ్య తేడా ఇదే చాలామంది కల్లు,నీరా రెండూ ఒకటే అనుకుంటున్నారు. కానీ నీరా, కల్లు మధ్య చాలా తేడా ఉంటుంది. కల్లులో ఆల్కహాల్ కంటెంట్ ఉంటుంది. నీరాలో ఆల్కహాల్ కంటెంట్ ఉండదు. తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి నీరా సేకరిస్తారు. అయితే ఇలా సేకరించిన నీరాని సూర్యోదయం కంటే ముందే తాగాలి. ఎందుకంటే టెంపరేచర్ ఆరు డిగ్రీలు పెరిగితే నీరా పులిసిపోయి పులసి పోయి కల్లుగా మారుతుంది. చెట్ల నుంచి కల్లు కావాలంటే నీరాలో ఈస్ట్ అనే పదార్థం కలుపుతారు. ఆల్కహాల్ కంటెంట్ ఉండటం వల్ల కల్లు తాగడం వల్ల నిషా వస్తుంది. కానీ నీరా మాత్రం కొబ్బరి నీళ్ళలా తియ్యగా ఉంటుంది. అందుకే ఉదయాన్నే నీరాని చెట్టు నుంచి తీసుకొని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతుంటారు.

# ఘాటైన మటన్ దాల్ ఘోస్ట్..

**ఆరోగ్యంతో పాటు రుచిలో ఏమాత్రం తీసిపోని రెసిపీల్లో మటన్ దాల్ ఘోస్ట్ కూడా ఒకటి. మసాలా దినుసులు, పప్పు కలిపి దీనిని తయారు చేస్తారు. ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే దీనిని చలికాలంలో తినడం వల్ల సీజన్ వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి. అలాగే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా వెంటనే దూరమైపోతాయి. అంతటి ప్రయోజనాలతో పాటు ఎంతో రుచికరంగా ఉండే ఈ మటన్ దాల్ ఘోస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**






మటన్ దాల్ ఘోస్ట్ తయారీకి కావాల్సిన పదార్థాలు “2024 మోస్ట్ ఫేవరెట్ రెసిపి. బోన్‌లెస్ మటన్ కందిపప్పు కారం రుచికి సరిపడా ఉప్పు పసుపు పచ్చిమిర్చి నూనె ఉల్లిపాయలు అల్లం వెల్లుల్లి పేస్ట్ జీలకర్ర పొడి ధనియాల పొడి గరం మసాలా నిమ్మరసం కొత్తిమీర కరివేపాకు మటన్ దాల్ ఘోస్ట్ తయారీ విధానం ఈ మటన్ దాల్ ఘోస్ట్ తయారు చేయడం చాలా సులభం. ముందుగా ఒక కుక్కర్ తీసుకోవాలి. అందులో మనం తీసుకున్న బోన్‌లెస్ మటన్, పప్పు, కొద్దిగా నూనె, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని 10 నుంచి 12 విజిల్స్ వచ్చే వరకు బాగా ఉడికించుకోవాలి. ఆ తరువాత ఆ మటన్, పప్పును పక్కన పెట్టేసి చల్లారేవరకు అలానే ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ తీసుకోవాలి. అందులో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసుకొని వాటి రంగు మారేంత వరకు వాటిని వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయే వరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులోనే కారం, పసుపు, ఉప్పు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, గరం మసాలా వేసుకొని.. మనం ముందుగా వేసుకున్న ఆయిల్ పైకి తేలేంత వరకు బాగా వేయించుకోవాలి. అవి బాగా వేగిన తరువాత ముందుగా మనం ఉడికించి చల్లార్చుకున్న మటన్, పప్పును అందులో వేసుకోవాలి. ఇప్పుడు ఆ పప్పు, మటన్ మొత్తం మసాలాకు సరిగ్గా పట్టే విధంగా బాగా కలుపుకోవాలి. అనంతరం ఒక పది నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. ఆయిల్ పైకి తేలాక నిమ్మరసం, కొత్తిమీర వేసుకొని చల్లుకొని కిందకు దించుకుంటే మటన్ దాల్ ఘోస్ట్ సిద్ధమైనట్లే. దీనిని వేడి వేడి అన్నం, చపాతీతో తిన్నా ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

# కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ..



**ఇడ్లీ, దోశ అనగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చేది కొబ్బరి చట్నీ. దక్షిణ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా, ఇడ్లీ, దోశలను తినేటప్పుడు ప్రతి ఒక్కరూ ఈ కొబ్బరి చట్నీని తింటూ ఉంటారు. అలాగే దీనిని చేసుకోవడం కూడా చాలా సులభం కాబట్టి ప్రతి ఒక్కరూ దీనిని చేసుకోవడానికి ఇష్టపడుతుంటారు. కొబ్బరి చట్నీ చేసే విధానం ఒక్కో ప్రాంతానికి ఒక్కోలా ఉంటుంది. ఉత్తర భారతదేశంలో, కొబ్బరి చట్నీ సాధారణంగా పెరుగుతో చేస్తారు. అదేవిధంగా, చట్నీ గ్రౌండింగ్ పద్ధతి ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటుంది. ముఖ్యంగా కేరళలో ఈ కొబ్బరి చట్నీని చాలా సరికొత్తగా అత్యంత రుచికరంగా చేస్తుంటారు. అయితే కేరళ స్టైల్‌లో ఈ కొబ్బరి చట్నీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు - కొబ్బరి నూనె - 2 స్పూన్లు - ఉల్లిపాయలు - అరకప్పు - వెల్లుల్లి - 5 - కొన్ని లవంగాలు - కారం - కొబ్బరి తురుము - 1 కప్పు - అల్లం - రుచికి సరిపడా ఉప్పు మసాలా కోసం - కొబ్బరినూనె - 1 చెంచా - ఆవాలు - 1 చెంచా - ఉలుందం పప్పు - 1 చెంచా - ఒకటి తరిగిన ఉల్లిపాయలు - గుప్పెడు కరివేపాకులు - 2 మిరపకాయలు - కావాల్సినంత నీరు కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ తయారీ విధానం కేరళ స్టైల్‌లో కొబ్బరి చట్నీ చేసుకోవడానికి ముందుగా ఒక బాణలిలో కొబ్బరి నూనె పోసి వేడి చేయాలి. ఆ తరువాత పాన్‌లో స్ప్రింగ్ ఆనియన్స్ మరియు వెల్లుల్లి రెబ్బలు వేసి మీడియం మంట మీద 1 నిమిషం పాటు వేయించాలి. తర్వాత అదే పాన్‌లో బెల్ పెప్పర్ వేసి కొన్ని సెకన్ల పాటు వేయించాలి. దానిని ఒక గిన్నెలోకి తీసుకొని చల్లార్చుకోవాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్‌లో కొబ్బరి, అల్లం, ఉప్పు వేసి.. వేయించిన ఉల్లిపాయలు, వెల్లుల్లి, మిరపకాయలు వేయాలి. కొద్దిగా నీరు పోసి ఈ మిశ్రమాన్ని చట్నీకి మెత్తగా రుబ్బుకోని ఒక కప్పులోకి తీసుకోవాలి ఇప్పుడు ఒక చిన్న బాణలిలో కొబ్బరి నూనెను వేడి చేయాలి. నూనె వేడి కాగానే ఆవాలు వేసి చిటపటలాడాలి. తర్వాత ఉరద్ పప్పు వేసి బంగారు గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని సెకన్ల పాటు వేయించాలి. ఇప్పుడు తరిగిన ఉల్లిపాయ వేసుకోవాలి. చివరగా కరివేపాకు మరియు ఎండు మిరపకాయలు వేసి మరికొన్ని సెకన్ల పాటు వేయించాలి. ఈ మిశ్రమాన్ని చట్నీ మీద పోసి బాగా కలపాలి. అంతే కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ సిద్ధమైనట్లే.

### బరువు తగ్గాలంటే ఉదయాన్నే


# చియా సీడ్స్ బ్రేక్‌ఫాస్ట్ తినాలి..



**బరువు అనేది ఈ మధ్య కాలంలో అత్యంత ప్రమాదకరమైన, అత్యంత చింతించాల్సిన సమస్యగా మారిపోయింది. చాలా మంది బరువు తగ్గేందుకు నానా రకాలుగా కష్టపడుతున్నారు. కొందరు డైట్స్ చేస్తుంటే మరికొందరు జిమ్‌లకు వెళ్లి కండలు కరిగిస్తున్నారు. అయినప్పటికీ వారు అనుకున్న విధాలుగా ఫలితాలు రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. అలాంటి వ్యక్తులు చియా సీడ్స్‌తో చేసే ఈ రెసిపీని తింటే కచ్చితంగా మంచి ఫలితాలను పొందుతారు. అలాగే ఎంత తిన్నా కూడా బరువు పెరగరు. ఇందులో పోషకాలు శరీర ఆకృతిని నిర్మించడంలో కూడా సహాయపడతాయి. ఇంతకీ ఈ చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు పావు కప్పు చియా విత్తనాలు ఒక కప్పు బాదం పాలు అర టీస్పూన్ వెనిలా ఒక టేబుల్ స్పూన్ తేనె స్ట్రాబెరిలు లేదా ఏదైనా పండుకు సంబంధించిన పొడవాటి ముక్కలు చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ చేసుకునే విధానం ఈ చియా విత్తనాలతో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేసుకోవడానికి ముందుగా ఒక గిన్నె తీసుకోవాలి. అందులో చియా విత్తనాలు, బాదం పాలు, వెనీలా క్రీమ్, తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఆ ద్రావణంలో చియా విత్తనాలు బాగా కలిసిపోయే విధంగా కలుపుతూనే ఉండాలి. అలా మొత్తం కలిసిపోయాక ఆ మిశ్రమాన్ని అయిదు నుంచి పది నిమిషాల పాటు కదిలించకుండా అలానే వదిలేయాలి. పది నిమిషాలు పూర్తయిన తరువాత.. ఆ మిశ్రమాన్ని మరోసారి కలుపుకొని దానిని రెండు నుంచి మూడు గంటల సేపు ఫ్రిడ్జ్‌లో పెట్టుకోవాలి. ఆ తరువాత దానిని తీసుకొని అందులో కొన్ని బాదం పాలు వేసుకొని, పలుచగా చేసుకోవాలి. పై నుంచి స్ట్రాబెరీ ముక్కలు లేదా ఏదైనా పండుకు సంబంధించిన పొడవాటి ముక్కలను వేసుకోవాలి. అంతే ఎంతో రుచికరమైన బరువు తగ్గేందుకు వీలుగా ఉండే చియా సీడ్స్ బ్రేక్‌ఫాస్ట్ సిద్ధమైనట్లే. దీనిని తినడం వల్ల కడుపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. దీని కారణంగా త్వరగా ఆకలి వెయ్యదు. ఫలితంగా సులభంగానే ఏమీ చేయకుండా బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుంది.

# సినిమా న్యూస్




# మన శంకరవరప్రసాద్ గారు.. శశిరేఖ వచ్చేసింది!

మెగాస్టార్ చిరంజీవి మళ్ళీ ఫ్యాన్స్ కి కిక్కిచ్చే కమర్షియల్ సినిమాలను లైన్ లో పెడుతున్న విషయం తెలిసిందే. ప్రతి సారి ఆయన కొత్త లుక్, కొత్త పాత్రలో కనిపిస్తే ఆ ఆనందం వేరే లెవెల్లో ఉంటుంది. ఇప్పుడేమో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న "మన శంకరవరప్రసాద్ గారు" సినిమా మీద అంచనాలు పీక్‌కి చేరాయి. ఈసారి చిరు పక్కన లేడీ సూపర్‌స్టార్ నయనతార మరోసారి కనిపించబోతున్నారు. ఇప్పటికే చిరంజీవి ఫస్ట్ గ్లింప్స్ స్టైలిష్ లుక్ తో హెూరెత్తించగా, ఇప్పుడు నయనతార ఫస్ట్ లుక్ కూడా విడుదలైంది. పసుపు చీరలో, ఆభరణాలతో, చిరునవ్వుతో కనిపించిన ఆమె పాత్రకి "శశిరేఖ" అని పేరు పెట్టారు. ఈ లుక్ తోనే నయన్ పాత్ర చాలా గ్రేస్‌ఫుల్‌గా ఉంటుందని క్లారిటీ వచ్చింది. సుశ్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫ్యామిలీ ఎంటర్టైనర్, కామెడీతో పాటు ఈసారి మెగాస్టార్ మాస్ ఎలిమెంట్స్ కూడా బాగా ఉండబోతున్నాయన్న హింట్స్ ఇప్పటికే వచ్చాయి. సంక్రాంతి 2026కి రిలీజ్ చేయబోతున్న ఈ సినిమా పండగ బరిలో బిగ్ కాంపిటీషన్ తో వస్తుంది. నయనతార, చిరంజీవి కాంబినేషన్ అంటే ఎప్పటినుంచో ఆడియన్స్ కి స్పెషల్ అట్రాక్షన్. గతంలో సైరా లో వీరిద్దరి కెమిస్ట్రీ ఫ్యాన్స్ కి బాగా నచ్చింది. ఇప్పుడు మళ్లీ ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ డ్రామాలో స్క్రీన్ షేర్ చేయబోతుండటంతో, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నయనతార పాత్ర ఈసారి చాలా స్ట్రాంగ్ గా, సబ్టిల్ ఎమోషన్లతో నడుస్తుందని టాక్ ఉంది. ఇక బీమ్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్న విషయం తెలిసిందే. మాస్ ఫ్యామిలీ ఆడియెన్స్ కి కనెక్ట్ అయ్యేలా సాంగ్స్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇక సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, టాప్ లెవెల్ టెక్నికల్ టీమ్ ఈ సినిమాకి అదనపు బలమని చెప్పాలి. పండగ సీజన్ లో ఎంటర్టైన్మెంట్ తో పాటు ఎమోషన్ కూడా ఇవ్వాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేశారని తెలుస్తోంది. మొత్తం మీద, చిరు




అనిల్ కాంబోకి నయనతార రీఎంట్రీ స్పెషల్ హైలైట్ గా మారింది. "శశిరేఖ" పాత్రలో ఆమె గ్లామర్, నటన కలిపి మరోసారి ఫ్యాన్స్ ని కట్టిపడేస్తుందనే నమ్మకం బలంగా ఉంది. ఇప్పుడు ఈ లుక్ తోనే బజ్ మరింత పెరిగిపోయింది.

# తులసి కుమారి ముద్దులకు కత్తెర పడిందట..!



బాలీవుడ్ ప్రేక్షకులు ప్రస్తుతం ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'సన్నీ సంస్కారికి తులసీ కుమారి' సినిమా ఒకటి అనే విషయం తెల్సిందే. ఈ సినిమాలో యంగ్ హీరో వరుణ్ ధావన్ నటించాడు. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించింది. వీరిద్దరి కాంబోలో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరికొన్ని గంటల్లో విడుదల కాబోతున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఎ సర్టిఫికెట్ ఇచ్చిందట, కానీ 13ం వయసు కండీషన్ పెట్టిందని తెలుస్తోంది. అంటే ఈ సినిమాలో ఒక మోస్తరు రొమాన్స్‌ను ప్రేక్షకులు చూడబోతున్నారు. అయితే బాలీవుడ్ మీడియాలో ఈ సినిమా యొక్క సెన్సార్ కట్స్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.బాలీవుడ్‌కి చెందిన సోషల్ మీడియా పేజీల్లో సన్నీ సంస్కారి తులసీ కుమారి సినిమాకు సెన్సార్ బోర్డ్ మొత్తం చూసిన తర్వాత ఎ సర్టిఫికెట్ ఆఫర్ చేయడం జరిగిందట. అయితే ఫ్యామిలీ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ కావాలని మేకర్స్ విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. దాంతో సెన్సార్ బోర్డ్ పలు కట్స్ చెప్పి, పలు డైలాగ్స్‌కి కత్తెర వేసి, కొన్ని సీన్స్‌ను ట్రిమ్ చేయడం ద్వారా యూ/ఎ ఇచ్చిందని తెలుస్తోంది. ముఖ్యంగా ముద్దు సీన్స్ ఏకంగా 60% కట్ చేశారని తెలుస్తోంది. లెంగ్తీ ముద్దు సీన్స్‌తో పాటు, కాస్త రొమాంటిక్ యాంగిల్ కెమెరా ఫోజ్‌లు సైతం ఉన్నాట. వాటిని కాస్త జూమ్ ఇన్ చేయడం ద్వారా, కొన్ని షాట్స్‌ను ట్రిమ్ చేయడం ద్వారా సెన్సార్ బోర్డ్ కండీషన్‌తో యూ/ఎ కి ఓకే చెప్పిందని అంటున్నారు. అవన్నీ ముద్దులు ఉండి ఉంటే యూత్ ఆడియన్స్‌కి తులసీ కుమారి విశ్వరూపం చూపించేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జాన్వీ కపూర్ ఈ సినిమాలో తులసి కుమారి పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో జాన్వీ కపూర్ అందం రెట్టింపు, అంతకు మించి అయిందా అన్నట్లుగా అందంగా ఉందని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. గత చిత్రం పరమ్ సుందరిలో జాన్వీ కపూర్ ఎంత అందంగా కనిపించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమాలో అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపించబోతుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు ముఖ్యంగా పోస్టర్స్ చూసిన వారు, టీజర్, ట్రైలర్‌ను నచ్చిన వారు అంటున్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో ఒక పాటలో అల్ట్రా మోడ్రన్‌గా కనిపించడంతో పాటు, చాలా అందంగా కనిపించింది. అయితే ఆ పాటలో ఆమె డాన్స్‌కి కాస్త విమర్శలు ఎదురైన విషయం తెల్సిందే. ఈ సినిమాలో సన్యా మల్హోత్ర సైతం నటించింది. ఆమెను మించి జాన్వీ కపూర్‌కి ఈ సినిమాలో ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది.

# కొడుకు మరణంతో దిగాలైపోయిన దిగ్గజ దర్శకుడు



కుంగుబాటు మనిషిని తిరిగి కోలుకోనివ్వదు. అలాంటి దుస్థితికి వెళ్లిపోయాడు ఈ ప్రముఖ తమిళ ఫిలింమేకర్. భారతీయ సినిమా క్లాసిక్ డే సెలబ్రేషన్స్ లో భాగస్తుడు అయిన ప్రముఖ తమిళ దర్శకనిర్మాత, రచయిత భారతీరాజా ఈ ఏడాది మార్చిలో కోలుకోలేని దెబ్బ తిన్నారు. అతడి కుమారుడు మనోజ్ భారతీరాజా 48 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించారు. కొడుకు ఆకస్మిక మరణంలో అంత్యక్రియల దృశ్యాలలో భారతీరాజా పూర్తిగా కుంగిపోయి కనిపించారు. తాజా ఇంటర్వ్యూలో భారతీరాజా సోదరుడు జయరాజ్ పెరియమయతేవర్ తన అన్న మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తిందని చెప్పారు. ఆయన తనకు జరిగిన నష్టాన్ని తట్టుకోలేకపోతున్నారని వెల్లడించారు. ఇటీవల ఒక మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జయరాజ్ మాట్లాడుతూ.. నా అన్న కొన్ని నెలలుగా అనారోగ్యంతో ఉన్నాడు. తన కుమారుడు మనోజ్ భారతీరాజా వియోగాన్ని తట్టుకోలేకపోతున్నాడు. అతడు ఎప్పుడూ మనోజ్ ఫోటోలను చూస్తూ కుంగిపోతాడు. స్థల మార్పు అతన్ని ఓదార్చి, నయం చేస్తుందని ఆశించి మేం అతడిని మలేషియాకు కూడా తీసుకెళ్లాం. కానీ అక్కడ కూడా అతడిని కొడుకు ఆలోచనలు వెంటాడాయి. ఇంత డబ్బు, కీర్తి ఉన్నా, అతడు ఈ నష్టాన్ని తట్టుకోలేకపోతున్నాడు. అతడు నెమ్మదిగా తన పాత జ్ఞాపకాల నుండి దూరమవుతున్నాడు- అని తెలిపారు.మనోజ్ తన తండ్రి దర్శకత్వం వహించిన తాజ్ మహల్ (1999) తో నటుడిగా అరంగేట్రం చేశాడు. ఈ చిత్రానికి మణిరత్నం రచయిత. రెహమాన్ సంగీతం అందించారు. తాజ్ మహల్ లోని -ఈచి ఎలుమిచి- పాటను అతడు ఆలపించి నేపథ్య గాయకుడిగాను ప్రయత్నించాడు. ఇంకా అతడికి చాలా భవిష్యత్ ఉందని భారతీరాజా భావించారు. కానీ మనోజ్ గుండెపోటుతో మరణించారు. భారతీరాజాకు కొడుకు పుట్టిన తర్వాత అన్నివిధాలా కలిసొచ్చింది. తన కుమారుడు జన్మించిన ఒక సంవత్సరం తర్వాత 1977లో-16 వయత్తినిలే-(పదహారేళ్ల వయసు -తెలుగు)తో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. కిజాకే పోగుమ్ రైల్, సిగప్పు రోజక్కల్, అలైగల్ ఓవతిల్లై, కాదల్ ఓవియం, ముదల్ మరియాతై వంటి బ్లాక్ బస్టర్లకు దర్శకత్వం వహించాడు.

# డింపుల్ హయాతిపై కేస్ ఫైల్?

ప్రముఖ హీరోయిన్ డింపుల్ హయతి గత కొంతకాలంగా వివాదాలలో చిక్కుకుంటున్న విషయం తెలిసిందే. మొన్నటికి మొన్న తన అపార్ట్మెంట్ లోని పార్కింగ్ విషయంలో ఏకంగా డీసీపీ రాహుల్ హెగ్డేతో గొడవపడి ఇబ్బందులు పడ్డ ఈమె.. ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఈమెపై కేసు కూడా ఫైల్ అయినట్లు సమాచారం.. మరి అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం. తాజాగా అందుతున్న వివరాల మేరకు.. సినీనటి డింపుల్ హయతి అలాగే ఆమె భర్తపై ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయినట్లు సమాచారం. ఒడిశాకు చెందిన పనిమనిషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు డింపుల్ హయతిపై కేసు నమోదు చేశారట. ముఖ్యంగా తనతో ఇంట్లో పని చేయించుకొని డబ్బులు ఇవ్వలేదని, కుక్క అరిచిందని చెప్పి తనను నగ్నంగా మార్చి కొట్టేందుకు ప్రయత్నం చేశారని, చిత్రహింసలకు గురిచేసిన నేపథ్యంలో హయాతీతో పాటు ఆమె భర్తపై కూడా చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. అయితే బాధిత యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారట. అయితే దీనిపై నిజానిజాలు ఇంకా తెలియాల్సి ఉంది. డింపుల్ హయతి విషయానికి వస్తే.. గల్ఫ్ అనే చిత్రం ద్వారా 2017లో తెలుగు సినీ రంగానికి పరిచయమైంది డింపుల్ హయాతి. 1988 ఆగస్టు 21న తెలంగాణ రాజధాని హైదరాబాదులో జన్మించిన ఈమె.. గల్ఫ్ సినిమాతో కెరీర్ ప్రారంభించి , 2019లో వచ్చిన యురేకా సినిమాలో కూడా నటించింది. సినిమాలలో



హీరోయిన్ గానే కాకుండా వరుణ్ తేజ్ హీరోగా నటించిన గద్దలకొండ గణేష్ సినిమాలో "జర్ర జర్ర" అనే స్పెషల్ సాంగులో కూడా నటించి ఆకట్టుకుంది. 2022 ఫిబ్రవరి 11న విడుదలైన ఖిలాడీ సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలాగే 2023లో వచ్చిన రామబాణం అనే సినిమాలో చివరిగా నటించింది డింపుల్ హయతి. సినిమాలలో నటిస్తున్న సమయంలోనే ఆమె అనారోగ్యానికి గురైంది. అలా ఇండస్ట్రీకి దూరమైన ఈమె ఈ ఏడాది జనవరిలో ఒక మేజర్ సర్జరీ కూడా చేయించుకున్నాను అంటూ స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com